# ఓటుతో గెలవాలే.. దాడులతో కాదు



గాయాన్ని సమావేశంలో విలేకరులకు చూపిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- వంశీకృష్ణనే నేరుగా నాపై దాడి చేసిండు
- నా ప్రాణం పోయినా కాంగ్రెస్ దాడులకు భయపడను
- ఊపిరున్నంత వరకు అచ్చంపేట ప్రజల కోసమే జీవిస్తా..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- గువ్వలపై దాడిని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు

అచ్చంపేటటౌన్, నవంబర్ 13 : ఓటుతో గెలవాలే తప్పా దాడులతో కాదు, వంశీకృష్ణనే నేరుగా నాపై దాడి చేసిండు, నా ప్రాణం పోయిన కాంగ్రెస్ దాడులకు భయపడను, నా ఊపిరున్నంత వరకు అచ్చంపేట ప్రజల కోసమే జీవిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో టీచర్స్ కాలనీలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఈ నెల 10న నామినేషన్ వేసే సందర్భంలో నన్ను ఆదరించి వచ్చిన జనాలను చూసి కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక తనపై ఎలాగైనా గెలవాలనే అత్యుత్సాహంతో తనపై దాడులకు ఎగబడుతున్నారన్నారు. ఈ నెల 11వ తారీఖున వెల్టూరు ప్రచారం ముగించుకొని అచ్చంపేటకు వచ్చిన వెంటనే అచ్చంపేట ప్రధాన రహదారిపై రెక్కి నిర్వహించి గంజాయికి, తాగుడుకు అలవాటు పడిన గ్యాంగును వెంబడి వేసుకొని సిద్ధంగా ఉంచుకున్న రాయితో నా తలై విసరడంతో అదే సమయంలో ఒక కానిస్టేబుల్ చేయి చాచి ఆపడం చేసే ప్రయత్నంలో తన యొక్క చెంపపై రాయి తగిలిందని, అదే కానిస్టేబుల్ చేయి చాచకుంటే పరిణామం సీరియస్‌గా ఉండేదన్నారు. అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు నా కార్యకర్తలు తీసుకెళ్లారని, అక్కడి వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌లోని అపోలోలో అడ్మిట్ అయ్యానని చెప్పారు. తన గాయాన్ని చూసి వైద్యులు దానికి పట్టీ వేసారని అన్నారు. కాంగ్రెస్ పార్టీవారు దీనిని కూడా రాజకీయం చేస్తూ గాయం కాలేదని అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో తనకు అయినటువంటి గాయంతో ఉన్న ఫొటోలు చక్కర్లు కొడుతుందని అది చూసి కూడా అబద్ధం అని ఎలా అంటున్నారు అర్థం కావట్లేదన్నారు. ప్రశాంతమైన అచ్చంపేట ప్రాంతాన్ని ఫ్యాక్షన్ ప్రాంతంగా మార్చాలని చూస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ డాక్టర్ వృత్తిలో ఉండి, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి ఇప్పుడు ఎన్నికల్లో ఇలాంటి కుట్ర రాజకీయాలు చేయడం హేయమైన చర్య అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పూనుకుంటున్నారని, చంపుతామని బెదిరిస్తున్నారు. ఇలాంటి కుట్ర రాజకీయాలతో గెలవలేమని ప్రజల గుండెల్లో మనం స్థానం సంపాదించాలని, స్థానం పొందాలంటే ప్రజలతో మమేకమై, వారికి మంచి చేయాలన్నారు. కుట్రదారుల కుట్రలను చిత్తు చేసి నేను మీ ముందున్నానని మీ ఆశీర్వాదమే నన్ను కాపాడిందని గుర్తు చేశారు. నా సతీమణి గువ్వల అమల ప్రచారానికి వెళితే ఆమెపై కూడా దౌర్జన్యానికి ఎగబడుతున్నారని ఆరోపించారు. దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారే తప్పా వారిపై నేను ఎలాంటి ప్రతిదాడులకు చేయబోనని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్ఈడీ ప్రచార రథాలపై దాడులకు దిగడం, స్క్రీన్‌పై రాళ్లు విసరడంతో కాంట్రాక్టర్ వాటిని తిరిగి తీసుకెళ్లారన్నారు. యురేనియం నిక్షేపాల తవ్వకాలను అడ్డుపడి కుట్రదారుల ఎత్తుగడలను చిత్తు చేసి వాటిని ఆపి మన ప్రాంతవాసుల సంరక్షణకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజలు నాపై చూపిస్తున్నటువంటి ఆదరణనే నన్ను భారీ మెజార్టీతో విజయాన్ని అందిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీరాం, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బలుస అరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, గోపాల్‌రెడ్డి, లోక్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి

అమ్రాబాద్, నవంబర్ 13 : ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్‌ను బొంద పెట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కుమ్మరోనిపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, నాయకులు పూలవర్షం కురిపిస్తూ ఆయనకు స్వాగతం పలికారు. అదేవిధంగా గువ్వల అమల, ఎమ్మెల్యే చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. ఇదంతా తెలిసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి దాడులకు దిగకుండా సమన్వయంతో ఉన్నారని, మేము ప్రజల మనసులను గెలుచుకొని వచ్చే ఎన్నికలో అధిక మెజార్టీ సాధించి ఓటు ద్వారానే వారికి బుద్ధి చెప్తామని ప్రకటించారు. తెలంగాణలో అభివృద్ధి బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమైందని, సంక్షేమ పథకాలు, దళిత బంధు, రైతుబంధు, రుణ మాఫీలు తదితర పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు బాల్‌నారాయణ, రాజు, జంగయ్య, వెంకటయ్య, రాము, మల్లేశ్, అంజి యాదవ్, నాగేశ్, రామస్వామి తదితరులున్నారు.



కొల్లాపూర్‌లో ప్రచారంలో భాగంగా చికెన్ కొడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కొల్లాపూర్‌లో ఇంటింటి ప్రచారం

కొల్లాపూర్, నవంబర్ 13 : అనతికాలంలో తాను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తున్నదని.. మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి ఆదరించాలని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ కురుమ విజయకుమార్‌తో కలిసి ఆదివారం రాత్రి పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ఓ చికెన్ సెంటర్‌లో చికెన్ కొట్టి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం నుంచి ఖాదర్‌బాషా దర్గా వరకు సీసీ రోడ్లు, తన సొంత నిధులతో భక్తుల సౌకర్యార్థం కోసం రూ.9లక్షలతో షెడ్ నిర్మా ణం, మరో రూ.6లక్షలతో ఈద్గా విస్తరణ లాంటి అభివృద్ధి పనులు మీ కండ్ల ముందే కనిస్తున్నాయన్నారు. ప్రధానంగా పట్టణంలోని ప్రతి వార్డులో నూతనంగా సీసీరోడ్లు, డ్రైనేజీలు, పట్టణంలో ప్రధాన రహదారి వెంట డివైడర్లు, పట్టణంలో చౌరస్తాలు సుందరీకరణ, పార్కులు, ఆర్డీవో కార్యాలయం, పట్టణ ప్రకృతివనాలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. అలాగే సుమారు రూ,కోటి వ్యయంతో భక్తుల కొంగు బంగారమైన ఈదమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణం చేశామని, వీటితోపాటు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించి ఆదుకున్నామని వివరించారు. కార్యక్రమంలో ఆ వార్డు ఇన్‌చార్జి కురుమ గోపాలమల్లయ్య, మాజీ వైస్ఎంపీపీ అహ్మద్‌ఘోరీ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రుక్మొద్దీన్, నాయకులు ఫయాజ్, ధర్మయ్య, చెన్నయ్య తదితరులు ఉన్నారు.



ఆమనగల్లు ప్రచారంలో భాగంగా కుట్టు మిషన్ కుడుతున్న ఎమ్మెల్యేజైపాల్ యాదవ్

# బీఆర్ఎస్‌నుఆ శీర్వదించాలి

- అభివృద్ధి నిరోధకులు బీజేపీ నేతలు
- 6వ వార్డును దత్తత తీసుకుంటా
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- జోరుగా ఇంటింటా ప్రచారం

ఆమనగల్లు, నవంబర్ 13 : ఆమనగల్లు మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశ్వీరదించాలని కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. అభివృద్ధిని అడుగడునా అడ్డుకున్నది బీజేపీ పార్టీ నాయకులే అని దుయ్యబట్టారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో ఎన్నికల ప్రచార ప్రచారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలోనే టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.15 కోట్ల నిధులు కేటాయించి ప్రతి వార్డులో సీసీ రోడ్డు, అంతర్గత మురుగుకాల్వల పనులు నాణ్యతగా శరవేగంగా జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. గత నెలలో మళ్లీ టీయూఎఫ్ఐడీసీ ద్వారా మరో రూ.10 కోట్లు మున్సిపాలిటీకి కేటాయించడం జరిగిందని దానిలో 6వ వార్డుకే రూ.2 కోట్లు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గృహలక్ష్మి పథకం కింద 6వ వార్డులోని గండికే 10 ఇండ్లు కేటాయించమన్నారు. ఆమనగల్లు అభివృద్ధికి ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా కేటాయించిన విషయాన్ని ఒక్కొక్కటిగా వివరించారు. నా నిధుల నుంచి గండికి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించనాన్నరు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే 6వ వార్డును దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ వార్డులో ఉన్న ఖాళీగా ఉన్న 6 ఎకరాల భూమిలో నిరుపేదలైన వారికి ఇండ్ల పట్టాలు కూడా ఎలక్షన్ల తర్వాత అందజేస్తామన్నారు. ఈ మున్సిపాలిటీ అభివృద్ధి చేయకుండా బీజేపీ అభ్యర్థి ఆచారి అడుగడునా ఏదో రకంగా అడ్డుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, మాజీ వార్డు సభ్యుడు పస్పులేటి సత్యం, సీనియర్ నాయకులు కోట శ్రీనివాస్, ఎంగలి రఘు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# కందనూలునుసు ందరంగా తీర్చిదిద్దా..



నాగర్‌కర్నూల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

- మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్‌లో ఇంటింటి ప్రచారం

నాగర్‌కర్నూల్, నవంబర్ 13 : కందనూలును సుందరంగా తీర్చిదిద్దానని, మరోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రకటించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే మర్రి ఆది, సోమవారాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. రెండు రోజులుగా పండుగ ఉండడం కారణంగా ముస్లింలు నివాస వార్డుల్లో ప్రచారం కొనసాగించారు. ఆదివారం పట్టణంలోని 11వ వార్డులోనూ, సోమవారం 15, 22 వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ఓటును అభ్యర్థించారు. పలువార్డుల్లో ఎమ్మెల్యే మర్రికి నుదిటిపై బొట్టు పెడుతూ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. పదేండ్ల నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని, ప్రతి గడపకు ఏదో రూపంలో సంక్షేమ పథకం అందింది మరోసారి సీఎం కేసీఆర్ అండగా ఉండాలని కోరారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేశానన్నారు. జిల్లా కేంద్రంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసినట్లు, పట్టణంలోని ప్రతి గల్లీకి కొత్తగా సీసీ రోడ్లు వేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించినట్లు చెప్పారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కు, తనకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. జిల్లా కేంద్రంలో రూ.రెండు కోట్లతో యువతీ యువకుల కోసం డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తున్న, పట్టణ వాసుల కోసం ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను, వెజిటేబుల్ మార్కెట్ల నిర్మాణం పూర్తయిందని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువును మినీ ట్యాక్ బండ్‌గా తీర్చిదిద్ది రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబురా వు, కౌన్సిలర్లు ఖాజా ఖాన్, ఇసాక్, భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### కేసీఆర్ సభాస్థలి పరిశీలన

19వ తేదీన నాగర్‌కర్నూల్‌కు కేసీఆర్ వస్తున్న సందర్భంగా బహిరంగసభ స్థలాన్ని ఎమ్మెల్యే మర్రి సోమవారం సాయంత్రం పరిశీలించారు. బహిరంగసభ కోసం ఉయ్యాలవాడ సమీపంలోగల గురుకుల పాఠశాల వద్ద ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ జక్కా, డీఎస్పీ, సీఐ ఉన్నారు.